క్లుప్తంగా

ఆలయ హుండీ ఆదాయం రూ.2.22 లక్షలు



హుండీని తెరుస్తున్న ఆలయ సిబ్బంది

నరసన్నపేట: స్థానిక వేంకటేశ్వరాలయం హుండీని గురువారం లెక్కించారు. గత ఆరు నెలలకు రూ. 2.22 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ ఇన్‌చార్జి ఈఓ కె.వెంకటరమణ తెలిపారు. ఆలయ ట్రస్టీ వీరభద్రస్వామి, హుండీ లెక్కింపు పర్యవేక్షకులు నారాయణ తిరుమల, ఆలయ ఈఓ శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత



వైఎస్సార్ బీమా అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బూర్జ: మండలంలోని తోటవాడ గ్రామానికి చెందిన నేమాపు వెంకటరమణ ఇటీవల మృతి చెందారు. మృతుని భార్య మాలతికి వైఎస్సార్ బీమా తక్షణసాయం కింద రూ.10 వేలను గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు అందజేశారు. మరో రూ.90 వేలు బ్యాంకు ఖాతాలో జమచేయనున్నట్లు తెలియజేశారు. సచివాలయ మండల కన్వీనర్ గుమ్మడి రాంబాబు, సర్పంచ్ ఎస్.ఆనందరావు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ సులేమాన్, గ్రామస్తులు ఉన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ డ్రీమ్ అండ్ డేర్ అనే అంశంపై పోటీలు నిర్వహించామని లయన్స్ క్లబ్ నరసన్నపేట మండల అధ్యక్షుడు సదాశివుని కృష్ణ తెలిపారు. ప్రతిభ చూపినవారిలో మొదటి ముగ్గురికి బహుమతులు అందిస్తామన్నారు. 40 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. క్లబ్ కార్యదర్శి వి.నాగరాజు, హెచ్ఎం వెంకటరావు. క్లబ్ ప్రతినిధి సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ



విద్యా ప్రమాణాలు పరిశీలిస్తున్న ఎంఈఓ

సారవకోట: వెనకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఎంఈఓ ఎం.వి.రమణ సూచించారు. మండలంలోని కిన్నెరవాడ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం వార్షిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతీ తరగతిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. సిలబస్ ప్రకారం పాఠ్యాంశాలను బోధించాలన్నారు. వర్క్‌బుక్స్ ఎప్పటికప్పుడు విద్యార్థులతో పూర్తి చేయించాలన్నారు.

రుచి, శుచి తప్పనిసరి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓలు

నరసన్నపేట: విద్యార్థులకు అందించే జగనన్న గోరు ముద్ద పథకంలో భాగంగా మధ్యాహ్న భోజన నాణ్యతగా ఉండాలని ఎంఈఓలు శాంతారావు, దాలినాయుడు అన్నారు. స్థానిక వంశధార కాలనీ స్కూల్‌ను గురువారం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి తిన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ స్కూల్లో మెనూ విధిగా అమలు చేయాలని, నాణ్యతలో తేడాలు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యా ప్రమాణాలను పరిశీలించారు.

21న ప్రజావేదిక

సారవకోట: ఈ నెల 21న ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్‌కు సంబంధించి ప్రజావేదికను నిర్వహించనున్నట్లు ఏపీఓ నారాయణరావు గురువారం తెలిపారు. 2022-23లో ఉపాధి పథకం ద్వారా వేతన, మెటీరియల్ కాంపోనెంట్‌లో చేపట్టిన రూ.16 కోట్లకు సంబంధించి సామాజిక తనిఖీ జరుగుతుందన్నారు. ప్రస్తుతం సంబంధిత సామాజిక తనిఖీ బృందాలు గ్రామాలలో జరిగిన పనులపై నివేదికలు తయారు చేస్తూ.. గ్రామ సభలు నిర్వహించనున్నాయన్నారు.



ఆమదాలవలస: మోనింగివారి వీధిలో ఈసీజీని పరిశీలిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



కొత్తూరు: కడుములో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



జలుమూరు: గొటివాడలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది



ఎల్.ఎన్.పేట: రావిచెంద్రిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

జగనన్న ఆరోగ్య సురక్ష

దేశానికే ఆదర్శం



పోలాకి: మబగాంలో వైద్య పరీక్షలు చేసుకుంటున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట: చిక్కాలవలసలో పోషకాహాకార స్టాల్‌ను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామగ్రామాన నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. గురువారం జరిగిన కార్యక్రమాల్లో రోగులకు ఆరోగ్య తనిఖీలు చేయడంతోపాటు, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని జిల్లా కేంద్రాస్పత్రికి రిఫర్ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తున్నారని, 45 రోజుల పాటు అందుబాటులో ఉండే ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



మెళియాపుట్టి: పరశురాంపురంలో వైద్య శిబిరంలో పాల్గొన్న తహసీల్దార్ సరోజిని, వైద్య సిబ్బంది



కొత్తూరు: నేత్ర చికిత్సలకు విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్‌కు తరలిస్తున్న దృశ్యం



బూర్జ: అల్లెనలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు



సరుబుజ్జిలి: సింధువాడలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



హిరమండలం: మర్రిగూడలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పొందూరు: లయిదాంలో రోగులకు మందులను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆమదాలవలస రూరల్: కట్యాచార్యులపేటలో మందుల పంపిణీని పరిశీలిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- సింగూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



పొందూరు: సింగూరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని సింగూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు తెలుసుకున్నారు. ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసే అవకాశం ప్రభుత్వం కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తొలిత జల్ జీవన్ మిషన్ నిధులు రూ.45 లక్షలతో ఇంటింటికీ కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, పార్టీ నాయకులు కిల్లి నాగేశ్వరరావు, కిల్లాన సూర్యారావు, సర్పంచ్ చంద్రమణి, మెట్ట శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరు..

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో వెదుళ్లవలస, కట్యాచార్యులపేట గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.82 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఇంటింటికీ తాగునీటి కుళాయిలకు గురువారం శంకుస్థాపన చేశారు. సర్పంచ్‌లు చిలకలపల్లి సురేష్, ఎన్ని రామచంద్రరావు, పీఏసీఎస్ డైరెక్టర్ తిర్లంగి రామారావు, పార్టీ నాయకులు మెట్ట ఆనందరావు, గురుగుబెల్లి అప్పలనాయుడు, గొంటి కృష్ణ, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పి.పి.సూర్యనారాయణ, జేఈ ఎం.చంద్రమౌళి, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం



సమస్యలపై మాట్లాడుతున్న సభ్యులు

సారవకోట: అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలువురు సభ్యులు మాట్లాడుతూ.. స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామసభలకు సంబంధించిన సమాచారాన్ని గ్రామ స్థాయి సిబ్బంది అందించడం లేదన్నారు. దీనిపై ఈఓపీఆర్డీ రేణుక మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులకు ముందస్తుగా సమాచారం తెలియజేసే విషయంలో పంచాయతీ, సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై ఎంపీపీ స్పందిస్తూ.. సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి, ప్రజాప్రతినిధుల పాత్ర గూర్చి తెలియజేయాలని ఎంపీడీఓ రాంబాబును సూచించారు. బద్రి పంచాయితీలో తాగునీటి సమస్య ఉందని.. పలు సమావేశాలలో ప్రస్తావించినా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు దాటవేస్తున్నారే తప్ప.. సమస్య పరిష్కరించడం లేదని ఎంపీటీసీ మెండ బాలచంద్రరావునాయుడు సభ దృష్టికి తీసుకువచ్చారు. తమ పంచాయతీలోని మామిడిజోల గ్రామానికి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. గుమ్మపాడు పంచాయతీ పరిధిలోని అక్కివలస గ్రామంలో మినీ అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, ఇదివరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను పునఃప్రారంభించాలని సర్పంచ్ బమ్మిడి లక్ష్మి కోరారు. తహసీల్దార్ హనుమంతరావు, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, మండల పరిషత్ ఏఓ చిన్నమ్ముడు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాలకు పెద్దపీట



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సారిపల్లి ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి బూర్లశ్రీ శ్రీనివాసరావు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ గండివలస ఆనందరావు అన్నారు. మండలంలోని కడుము గ్రామంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. విద్య, వైద్యరంగాలకు సీఎం జగన్ అధిక ప్రధాన్యం ఇస్తున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ఇంటి వద్దే కార్పొరేట్ వైద్యం అందివ్వడం జరుగుతుందన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 2024 జనవరి నుంచి పింఛన్ మొత్తం రూ.3 వేలకు పెంచాలనే నిర్ణయం తీసుకున్నారన్నారు. సర్పంచ్ ఎం.రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పంకజదాస్, గార రాజులునాయుడు, బొడ్డేపల్లి రామకృష్ణ, వి.తవుడు, పి.గోపాల్, పి.అశోక్ కుమార్, పి.నాయుడు పాల్గొన్నారు.

వైద్యానికి అధిక ప్రాధాన్యం

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: రాష్ట్రంలో డబ్బులు లేక వైద్యం అందలేదని పేదవారు ఎవరూ బాధపడకూడదనే ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం ఇప్పటికే ప్రతీ మండలానికి ఒక 108 అంబులెన్స్, 104 వాహనం ఇచ్చారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను నాడు-నేడు పథకంలో అభివృద్ధి చేశారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో ప్రతి నెలా డాక్టర్లు ఇంటి వద్దకు వచ్చి వైద్య పరీక్షలు చేసి నెలకు సరిపడా మందులు ఉచితంగా ఇస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందివ్వటం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 30వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహించి, స్పెషలిస్టు వైద్యులను గ్రామాలకు పంపించి మరింత మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. 105 రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం ఆలోచన చేస్తున్న సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మెట్టూరు బిట్-3లోనే కొనసాగించాలి



వివరాలు సేకరిస్తున్న డీఎల్‌పీఓ రమణ

కొత్తూరు: మండలంలోని పెద్దమడి నిర్వాసితుల ఫిర్యాదు మేరకు.. మెట్టూరు బిట్-3 ఆర్ఆర్ కాలనీ సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు అధ్యక్షతన టెక్కలి డివిజన్ డీఎల్‌పీఓ ఐ.వి.రమణ గురువారం గ్రామసభ నిర్వహించారు. మెట్టూరు బిట్-3 ఆర్ఆర్ కాలనీ(ఇరపాడు) పంచాయతీ పరిధి పదో వార్డులో పెద్దమడి గ్రామానికి చెందిన నిర్వాసితులు నివాసం ఉంటున్నారు. రెవెన్యూ లెక్కల ప్రకారం మెట్టూరు బిట్-2 ఆర్ఆర్ కాలనీ పంచాయతీలో పరిధిలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ రెండు పంచాయతీల మధ్య సమస్య ఉన్నందున డీఎల్‌పీఓ వివరాలు సేకరించారు. మెట్టూరు బిట్-3 ఆర్ఆర్ కాలనీ (ఇరపాడు గ్రామం) పంచాయతీ పరిధిలోనే పెద్దమడి ఉందేదని నిర్వాసితులు డీఎల్‌పీఓకు వివరించారు. ప్రస్తుతం మెట్టూరు బిట్-3 ఆర్ఆర్ కాలనీ పేరుపైనే ఆధార్, రేషన్ కార్డులతోపాటు పలు రకాల సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. తాము నివాసం ఉంటున్న వీధులను మెట్టూరు బిట్-3 ఆర్ఆర్ కాలనీలో ఉంచాలని కోరారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా



రాజకీయ నాయకులతో మాట్లాడుతున్న అధికారులు

హిరమండలం: పారదర్శక ఓటర్ల జాబితాయే ఎన్నికల కమిషన్ లక్ష్యమని నియోజకవర్గ ఆర్ఓ జెడ్పీ సీఈఓ వెంకట్రామన్ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఎల్‌ఓలు, వీర్వోలతోపాటు అన్ని రాజకీయ పక్షాల నాయకులతో మాట్లాడారు. వారి నుంచి అభిప్రాయాలు సేకరించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితాకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. తహసీల్దార్ బి.మురళీమోహన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డుల పంపిణీ



గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న సూర్యనారాయణ

ఎల్.ఎన్.పేట: మండలంలోని నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులకు గురువారం గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ముంగంటి సూర్యనారాయణ గుర్తింపు కార్డులు అందజేశారని నాయీబ్రాహ్మణ సంఘం ఎల్.ఎన్.పేట మండల శాఖ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మల్లేటి సోమేశ్వరరావు, కల్లేపల్లి భాస్కరావులు తెలిపారు. నాయీబ్రాహ్మణుల సమస్యలు డైరెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

సంక్షిప్తంగా..

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఎల్.ఎన్.పేట: పర్యావరణం కాపాడేందుకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని, వాటిని పెంచే బాధ్యత కూడా తీసుకోవాలని భగవాన్ సత్యసాయి సేవా సంస్థల జిల్లా గ్రామ సేవ ఇన్‌చార్జి మునగవలస రవీంద్రబాబు, ఆమదావలస కో ఆర్డినేటర్ పి.మల్లేశ్వరరావు అన్నారు. శ్యామలాపురం గ్రామంలోని సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో నాటిన మొక్కలను గురువారం పరిశీలించారు. భజన మండలి కన్వీనర్ ఎ.నారాయణరావు, బాలవికాస్ గురువు లావేటి శైలజ, యూత్ కో ఆర్డినేటర్ పావని తదితరులు పాల్గొన్నారు.

కలుపు నివారణ చర్యలపై అవగాహన

సరుబుజ్జిలి: పైరులో కలుపునివారణ చర్యలు గురించి రైతులు అవగాహన కలిగి ఉండాలని సేద్య విభాగం శాస్త్రవేత డాక్టర్ శ్రీదేవి తెలిపారు. కృషిజ్ఞాన కేంద్రం (ఆమదాలవలస) దత్తత గ్రామం కొండవలసలో రైతులతో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ పద్మ, పి.వి.సత్యనారాయణ, సి.హెచ్.బాలకృష్ణ, అమరజ్యోతి, మధుకుమార్, సర్పంచ్ లావేటి విశ్వేశ్వరరావు, అభ్యుదయ రైతు నీలంనాయుడు పాల్గొన్నారు.

సేంద్రియ సాగే శ్రేయస్కరం

హిరమండలం: సేంద్రియ సాగు విధానమే శ్రేయస్కరమని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అంబావల్లి గ్రామంలో డీఆర్ఆర్, ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు వరి పొలాలను గురువారం పరిశీలించారు. తెగుళ్ల నివారణ, సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. తెగుళ్లు సోకే ముందు, తరువాత చేపట్టాల్సిన సస్యరక్షణపై సమగ్రంగా రైతులకు వివరించారు. రసాయనాల కంటే సేంద్రియ ఎరువులనే వాడుకోవడం శ్రేయస్కరమన్నారు. కొత్తూరు వ్యవసాయ శాఖ సంచాలకులు బొడ్డేపల్లి రాజగోపాల్, మండల వ్యవసాయశాఖ అధికారి సంధ్య, వీఏఏ కేశవరావు, పి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఏఓ సునీత

నరసన్నపేట: ఎరువుల షాపుల్లో రికార్డులను పక్కాగా నిర్వహించాలని వ్యవసాయాధికారి కె.సునీత అన్నారు. ఎరువుల స్టాక్ సక్రమంగా నిర్వహించాలని, రికార్డులకు, స్టాక్‌కు తేడా ఉండకూదన్నారు. నరసన్నపేటలో ఎరువుల షాపులను గురువారం తనిఖీ చేశారు. రైతులకు విధిగా రసీదులు ఇవ్వాలన్నారు. యూరియా అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఎవరైనా రాతపూర్వకంగా ఫిర్యాదు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పురుగు మందు డీలర్లు కూడా రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.